ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది : 27.12.2024 సమయం : 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ భౌతిక కాయానికి రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి, ప్రధానమంత్రి, తదితర ప్రముఖులు నివాళులర్పించారు.
2. దివంగత డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం పట్ల కేంద్ర కేబినెట్ సంతాపం తెలిపింది.
3. దివంగత నేత అంతిమ యాత్ర రేపు ఉదయం 9.30కు న్యూఢిల్లీలోని కాంగ్రెస్ ప్రధాన కార్యాలయం నుండి ప్రారంభమై రాజ్ ఘాట్ వద్ద శ్మశానవాటికకు చేరుకుంటుంది.
4. మహిళల క్రికెట్ ఐసిసి ఛాంపియన్‌షిప్ సిరీస్‌లో భాగంగా వడోదరలోని కోటంబి స్టేడియంలో జరిగిన చివరి వన్డేలో భారత్ 5 వికెట్ల తేడాతో వెస్టిండీస్‌ను ఓడించింది.

---------------------------------------

**EVE PM-MANMOHAN CONDOLENCE**

మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ భౌతిక కాయానికి రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి, ప్రధానమంత్రి, తదితర ప్రముఖులు నివాళులర్పించారు. అనంతరం ప్రధానమంత్రి ఒక వీడియో సందేశం ఇస్తూ.. డాక్టర్ మన్మోహన్ సింగ్ అస్తమయంతో దేశం యావత్తు తీవ్ర దుఃఖంలో పోయిందన్నారు. మాజీ

ప్రదానమంత్రి జీవితం, రాబోయే తరాలు, ప్రజలు కష్టాలను అధిగమించి ఉన్నత శిఖరాలకు చేరుకోవడానికి ఒక ఉదాహారణగా నిలుస్తుందని అన్నారు. కాగా మన్మోహన్ సింగ్ ఎల్లప్పుడు నిజాయి గల వ్యక్తిగా, గొప్ప అర్ధిక వేత్తగా, సంస్కరణలకు తన జీవితాన్ని అంకితం చేసిన వ్యక్తిగా గుర్తింపు పొందారని ప్రధానమంత్రి పేర్కొన్నారు. మాజీ ప్రదానమంత్రి స్వర్గియ పీ.వి. నర్సింహ్ రావు మంత్రివర్గంలో ఆర్థిక మంత్రిగా బాధ్యతులు నిర్వర్తించిన డాక్టర్ మన్మోహన్ సింగ్ ఆర్థిక వ్యవస్థకు కొత్త దిశ నిర్ధేశించారని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాతజ్ నాథ్ సింగ్, జ్యోతిరాధిత్యసింధియా, కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ, లోక్ సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, ఆప్ పార్టీ అధినేత అరవిందే కేజ్రీవాల్, ఢిల్లీ ముఖ్యమంత్రి అతిషి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తదితరులు డాక్టర్ మన్మోహన్ సింగ్ భౌతిక కాయానికి నివాళులర్పించారు. దివంగత ప్రధానమంత్రికి నివాళులర్పిస్తూ మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ డాక్టర్ మన్మోహన్ సింగ్ వినమ్రతకు ఒక ఉదాహరణ అని, భారత ఆర్థిక వ్యవస్థ నిర్మాతగా ఖ్యాతి పొందారని పేర్కొన్నారు. కాగా మాజీ ఉప రాష్ట్రపతి హమీద్ అన్సారీ ఒక సందేశం ఇస్తూ దివంగత నేత మార్చిన విధానాల వల్ల దేశం వేగవంతమైన ఆర్థికాభివృద్దిని చూసిందని పేర్కొన్నారు. బీజేపీ అధ్యక్షుడు జెపీ నడ్డా, కేంద్ర మంత్రులు తదితరులు మాజీ ప్ఱదానమంత్రి సేవలను కొనియాడారు.

**NSD**

-----------------------------

**MANMOHAN FUNERAL**

మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ అంతిమ యాత్ర రేపు ఉదయం 9.30 గంటలకు న్యూఢిల్లీలోని కాంగ్రెస్ ప్రధాన కార్యాలయం నుండి ప్రారంభమై రాజ్ ఘాట్ శ్మశానవాటికకు చేరుకుంటుంది. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కె.సి. వేణుగోపాల్ సామాజిక మాధ్యమంలో ఈ విషయం తెలుపుతూ.. ప్రజల తమ సంతాపం తెలియజేయడానికి ఈరోజు దేశ రాజధానిలోని ఆయన నివాసంలో ఆయన భౌతికకాయం ఉంచినట్లు తెలిపారు. రేపు ఉదయం ఆయన భౌతికకాయాన్ని కాంగ్రెస్ కార్యాలయానికి తరలించి, ప్రజలు, పార్టీ కార్యకర్తలు నివాళులు అర్పించే అవకాశం కల్పిస్తున్నట్లు వేణు గోపాల్ తెలిపారు.

**NSD**

-------------------------------

**CABINET CONDOLENCE**

మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతి పట్ల కేంద్ర మంత్రివర్గం ఈరోజు సంతాపం వ్యక్తం చేసింది. ఆయన మృతితో దేశం ఒక ప్రముఖ రాజనీతిజ్ఞుడిని, ప్రఖ్యాత ఆర్థికవేత్తను, విశిష్ట నాయకుడిని కోల్పోయిందని అన్నారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ జ్ఞాపకార్థం సంతాప తీర్మానాన్ని కూడా ఆమోదించి, రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ జాతీయ జీవితంలో తనదైన ముద్ర వేశారని తీర్మానం పేర్కొంది. డాక్టర్ మన్మోహన్ సింగ్ 1991 నుండి 1996 వరకు భారత ఆర్థిక మంత్రిగా పనిచేశారని, ఆర్థిక సంస్కరణల సమగ్ర విధానాన్ని ప్రవేశపెట్టడంలో ఆయన పాత్రకు మంచి గుర్తింపు ఉందని కూడా తీర్మానం పేర్కొంది. ఆయన విద్యా, ప్రభుత్వ, ప్రజా జీవితంలో సేవలను

కూడా ఈ తీర్మానంలో కొనియాడారు. డాక్టర్ మన్మోహన్ సింగ్‌కు అధికార లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహిస్తారు. రేపు అధికార లాంఛనాలతో అంత్యక్రియల సందర్భంగా అన్ని కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలు, కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలకు అరపూట సెలవు ప్రకటించారు.

**NSD**

---------------------

**PK MISHRA-CONDOLENCE**

డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణంతో దేశం ఒక గొప్ప నాయకున్ని, ప్రఖ్యాత ఆర్థిక వేత్తను కోల్పోయిందని ప్రధానమంత్రి ముఖ్య కార్యదర్శి డాక్టర్ పి.కె. మిశ్రా నివాళి అర్పించారు. మాజీ ప్రదానమంత్రితో తనకు గల సానిహిత్యాన్ని ఈ సందర్భంగా గుర్త చేసుకున్నారు.

**NSD**

--------------------------------

**ECONOMISTS' MOURNING**

మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ మృతి పట్ల ప్రముఖ ఆర్థికవేత్తలు సంతాపం వ్యక్తం చేశారు. 1991లో ఆర్థిక మంత్రిగా ఆయన ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణలు తమ లాంటి లెక్కలేనన్ని యువ ఆర్థికవేత్తలకు స్ఫూర్తినిచ్చాయని IMF డిప్యూటీ డైరెక్టర్ గీతా గోపీనాథ్ కొనియాడారు.

ప్రధానమంత్రి ఆర్థిక సలహా మండలి సభ్యుడు సంజీవ్ సన్యాల్ మాట్లాడుతూ, 1991లో ఆర్థిక మంత్రిగా మన్మోహన్ సింగ్ ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణల నుంచి సృష్టించబడినదే తన లాంటి భారతీయుల తరమని అన్నారు.

కాగా డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతి పట్ల దేశ, విదేశాల పారిశ్రామికవేత్తలు కూడా సంతాపం తెలిపారు. భారతదేశ ఆర్థిక సరళీకరణ వెనుక ఉన్న దార్శనిక నాయకుడి మరణం తనను ఎంతో బాధపెట్టిందని జింధాల్ స్టీల్ సంస్థ JSW గ్రూప్ చైర్మన్ MD సజ్జన్ జిందాల్ అన్నారు.

US-ఇండియా బిజినెస్ కౌన్సిల్ కూడా తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేసింది. రెండు దేశాల మధ్య 2008 పౌర అణు ఒప్పందం, ఆధునిక ద్వైపాక్షిక సంబంధాలను రూపొందించిన ఆర్థిక సంస్కరణలలో డాక్టర్ సింగ్ కీలక పాత్ర పోషించారని ఆ మండలి ప్రశంసించింది.

**NSD**

---------------------------

**JAISHANKAR – WASHINGTON**

విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్ ఈరోజు వాషింగ్టన్‌లోని భారత రాయబార కార్యాలయం బృందంతోను, న్యూయార్క్, చికాగో, శాన్ ఫ్రాన్సిస్కో, సీటెల్, హ్యూస్టన్ అట్లాంటాలోని కాన్సుల్ జనరల్స్ తో సమావేశమయ్యారు. సాంకేతిక పరిజ్ఞానం, వాణిజ్యం, పెట్టుబడులపై దృష్టి సారించి, భారత్, అమెరికా భాగస్వామ్యాన్ని మరింతగా పెంచుకోవడానికి ఉన్న అవకాశాలపై వారు చర్చించారు. అమెరికాలోని భారతీయ సమాజానికి మెరుగైన సేవలందించడంపై కూడా డాక్టర్ జైశంకర్ తన అభిప్రాయాలను పంచుకున్నారు.

కాగా డాక్టర్ జైశంకర్ నిన్న వాషింగ్టన్ డీసీలో అమెరికా మంత్రి అంథోని బ్లింకన్ తో సమావేశమయ్యారు. గత నాలుగేళ్లలో భారత్, అమెరికా భాగస్వామ్యం పురోగతిని తాము సమీక్షించామని జైశంకర్ సామాజిక మాధ్యమంలో తెలిపారు.

**NSD**

------------------------

**AJMER SHARIF - URS**

సూఫీ సాధువు హజ్రత్ ఖ్వాజా మొయినుద్దీన్ చిష్తి 813వ ఉర్సుకు ప్రారంభమ కానుంది. అజ్మీర్‌లోని దర్గా ఖ్వాజా సాహెబ్‌లో రేపు ఆచారం ప్రకారం జెండా వేడుక జరగనుందని మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ సామాజిక మాధ్యమంలో తెలిపింది. ఉర్సు అనేది సూఫీ సాధువు వర్ధంతి కాగా దీనిని సాధారణంగా సాధువు దర్గాలో నిర్వహిస్తారు.

**NSD**

----------------------

**REV CRICKET-WOMEN**

ఈ మధ్యాహ్నం వడోదరలోని కోటంబి స్టేడియంలో జరిగిన మహిళల క్రికెట్ ఐసిసి ఛాంపియన్‌షిప్ సిరీస్‌లోని చివరి వన్డేలో భారత్ 5 వికెట్ల తేడాతో వెస్టిండీస్‌ను ఓడించింది. దీప్తి శర్మ అద్భుతమైన ఆల్ రౌండ్ ప్రదర్శనతో వన్డే సిరీస్‌ను భారత్ 3-0తో కైవసం చేసుకుంది. వెస్టిండీస్ 38.5 ఓవర్లలో 162 పరుగులకు ఆలౌట్ కావడంతో, భారత జట్టు 163 పరుగుల లక్ష్యాన్ని కేవలం 28.2 ఓవర్లలో 5

వికెట్లకు 167 పరుగులు చేసి అధిగమించింది. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ 32 పరుగులు చేశారు.

**NSD**

-----------------------

**CRICKET-IND-AUS TEST**

బోర్డర్-గవాస్కర్ క్రికెట్ ట్రోఫీ ఛాంపియన్ షిప్ లో భాగంగా మెల్‌బోర్న్ లో జరుగుతున్న నాల్గవ టెస్టులో రెండో రోజు ఆట ముగిసే సమయానికి, భారత్ తొలి ఇన్నింగ్స్ లో 5 వికెట్లకు 164 పరుగులు చేసింది. భారత జట్టు ఇంకా 310 పరుగులు వెనుకబడి ఉంది. అంతకుముందు, ఆతిథ్య జట్టు 6 వికెట్లకు 311 పరుగుల ఓవర్‌నైట్ స్కోరుతో తొలి ఇన్నింగ్‌స్‌ను తిరిగి ప్రారంభించిన తర్వాత 474 పరుగులకు ఆలౌట్ అయింది. మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ గౌరవార్థం భారత జట్టు ఆట సమయంలో నల్లటి చేతి బ్యాండ్లు ధరించింది. ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో రెండు జట్లు ఒక్కొక్క మ్యాచ్ గెలిచాయి.

**NSD**

------------------------

**IMD-WEATHER**

వాయువ్య మధ్య భారతదేశంలోని కొన్ని ప్రాంతాల్లో ఈరోజు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షంతో పాటు వడగళ్ల వానలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది. హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్‌లోని పశ్చిమ ప్రాంతాలు, తూర్పు రాజస్థాన్, పశ్చిమ మధ్యప్రదేశ్‌లలో భారీ వర్షాలు, వడగళ్ల వానలు పడే అవకాశం ఉందని ఐఎండీ

సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ సోమ సేన్ రాయ్ అన్నారు. దేశ రాజధానిలో రోజంతా మోస్తరు వర్షాలు కురుస్తాయని ఐఎండీ తెలిపింది.

**NSD**

--------------------------------

**WHO-HOUTHIS**

యెమెన్ రాజధాని సనాలో హౌతీ గ్రూపు అరెస్టు చేసిన 13 మంది UN సిబ్బంది విడుదలపై చర్చలు ముగిశాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ (WHO) డైరెక్టర్ జనరల్ టెడ్రోస్ అధనామ్ ఘెబ్రేయేసస్ అన్నారు. సోషల్ మీడియా పోస్ట్ లో ఘెబ్రేయేసస్ మాట్లాడుతూ, నిర్బంధించిన వారిని వెంటనే విడుదల చేయాలని WHO పిలుపునిస్తూనే ఉందని అన్నారు. జూన్ మాసంలో సనాలో UN తన సిబ్బందిలో 13 మందిని హౌతీలు అదుపులోకి తీసుకున్నట్లు పేర్కొంది.

**NSD**

---------------------------

**GAURAV** **EP-I**
**27.12.2024**

**EVE PM-MANMOHAN CONDOLENCE**

President Droupadi Murmu, Vice President Jagdeep Dhankhar, and Prime Minister Narendra Modi paid their last respects to the late former Prime Minister Dr. Manmohan Singh at his residence in New Delhi today.

Later, in a video message, Mr. Modi said the nation is deeply saddened by the demise of former Prime Minister Dr. Manmohan Singh. The Prime Minister said his life is an example for future generations regarding how people can rise above struggles and achieve greater heights. Mr. Modi said Dr. Manmohan Singh will always be remembered as an honest man, a

great economist, and a leader who dedicated himself to reforms. The Prime Minister said that when Dr. Singh was Finance Minister in the cabinet of former Prime Minister Bharat Ratna P.V. Narasimha Rao, he gave the country a new direction in terms of the economy, which was reeling under an economic crisis at that time.
Union Ministers Amit Shah, JP Nadda, Rajnath Singh, Jyotiraditya Scindia, and former Congress President Sonia Gandhi, Leader of the Opposition in Lok Sabha Rahul Gandhi, Congress President Mallikarjun Kharge, AAP convenor Arvind Kejriwal, Delhi Chief Minister Atishi, Andhra Pradesh Chief Minister N. Chandrababu Naidu, Tamil Nadu Chief Minister M.K. Stalin, among other leaders, also visited the residence of the former Prime Minister and paid tributes to him.
Expressing his condolences, Former President Ram Nath Kovind said Dr. Manmohan Singh was an example of politeness and an architect of the Indian economy.
**[BYTE-KOVIND (https://x.com/ANI/status/1872523035036795292)]**
Former Vice President Hamid Ansari said that Dr. Singh changed the policies, as a result of which the country saw rapid economic development.
In a social media post, Mr. JP Nadda said, this is a moment of deep sorrow for the entire nation as the country mourns the loss of a leader whose humility, warmth, and grace touched countless lives. He added that his passing leaves an irreparable void in the political and economic spheres.
Union Minister Shivraj Singh Chouhan said that an era of economic reforms has ended with the passing away of Dr. Manmohan Singh.
**[BYTE- Shivraj (https://x.com/ANI/status/1872522622749327494)]**
Another Union Minister, Manohar Lal Khattar, said that the former Prime Minister gave a new direction to the country.
**[BYTE- Khattar (https://x.com/PTI_News/status/1872495077714702521)]**
Samajwadi Party President Akhilesh Yadav said, Dr. Manmohan Singh made India stand on the world platform in terms of the economy.
**BYTE- Akhilesh Yadav (https://x.com/ANI/status/1872532909464379460)**
Former Jammu and Kashmir Chief Minister and National Conference President Farooq Abdullah said, he was an able economist who opened the economy. The Polit Bureau of CPI(M) also mourned the passing away of

Dr. Manmohan Singh, saying that during his ten-year tenure as Prime Minister, he stood firmly for secular and democratic values and adopted policies that he believed were in the interests of the country.
NCP (SP) President Sharad Pawar said Dr. Singh was one of the finest persons, known for his integrity and honesty, and a very good administrator. He added that Dr. Manmohan Singh restored India's economy when it was in bad shape. Congress General Secretary Jairam Ramesh also recalled his fond memories with Dr. Manmohan Singh.
**BYTE- Jairam Ramesh (https://x.com/INCIndia/status/1872504111016628412)**
Rashtriya Swayamsevak Sangh also expressed its condolences on the passing away of former Prime Minister Dr. Manmohan Singh.

**<><>PALLAVI/DIWAKER/SUPARNA/1620 HRS**

**GAURAV EP-I 27-12-2024**
**PK MISHRA-CONDOLENCE**

Principal Secretary to Prime Minister Dr PK Mishra today paid condolences to former Prime Minister Dr. Manmohan Singh saying that the country lost a very distinguished leader, an eminent economist and a great human being. In his condolence message, Dr Mishra recalled his memories with the former Prime Minister. He said, his memories with Dr. Manmohan Singh date back to the time when he was teaching at the Delhi School of Economics. The Principal Secretary added that Dr. Singh had a remarkable ability to explain complex topics in international trade in a way every student could understand. He called the former Prime Minister extremely unassuming who kept a low profile. Dr Mishra said, he had the privilege of interacting with him when working as Secretary to the National Disaster Management Authority and Secretary to Government in the Ministry of Agriculture during his tenure as Prime Minister.

**<><>PALLAVI/SUPARNA/1614 HRS**

**HIMANI RANA DP-I 27.12.2024**
**CABINET CONDOLENCE**

Union Cabinet today expressed condolences over the demise of former Prime Minister Dr Manmohan Singh saying that in his passing away,

the Nation has lost an eminent statesman, renowned economist and a distinguished leader. It also passed a Condolence Resolution in the memory of Dr. Manmohan Singh and paid homage by observing a two-minute silence. The resolution said that Dr. Manmohan Singh has left his imprint on national life. It added that Dr. Manmohan Singh served as India's Finance Minister between 1991 to 1996 and his role in ushering in a comprehensive policy of economic reforms is well recognized. The resolution also highlighted his academic as well as career in Government and public life.
Dr. Manmohan Singh will be accorded State Funeral. On the day of State Funeral, a half day holiday will be declared in all the Central Government offices and CPSUs.

**<><>DIWAKER/ANUPAM/1340**

**GAURAV EP-I 27-12-2024**

**JAISHANKAR-US SECRETARY**

External Affairs Minister Dr. S Jaishankar held a meeting with US Secretary Antony Blinken in Washington DC yesterday. In a social media post, Dr. Jaishankar said that the meeting reviewed the advancement of India and USA partnership over the last four years. He expressed confidence that India-US relationship will serve our mutual interests as well as global good.

**<><><>SUMIT/1616 HRS**

**HR DP-I 27.12.2024**

**ECONOMISTS' MOURNING**

Prominent economists have mourned the passing away of former Prime Minister Manmohan Singh. IMF Deputy Director Gita Gopinath said, the economic reforms he ushered in as finance minister in 1991 inspired countless young economists like herself.
Member of the Economic Advisory Council to the Prime Minister, Sanjeev Sanyal said, his generation of Indians was the creation of the economic reforms introduced by Finance Minister Manmohan Singh in 1991. He said in his message, the two most significant years of the twentieth century for

India were 1947 and 1991. He said, one brought political freedom and the other economic freedom. Mr Sanyal said, Manmohan Singh will always be remembered for announcing the Great Liberalisation.
Condolence messages also came in from industrialists. JSW Group chairman and MD, Sajjan Jindal, said he was saddened by the passing away of the visionary leader behind India's economic liberalisation. He called him a statesman of humility and wisdom and said, India owes him a debt of gratitude.

The US-India Business Council also expressed deep condolences. It praised Dr Singh for his pivotal role in in the 2008 Civil Nuclear Agreement between the two countries and economic reforms that shaped modern bilateral ties.

<<<>>> TRIPTI/ IANS/ 1338

**GAURAV** **EP-I**
**27-12-2024**

**JAISHANKAR - WASHINGTON**
External Affairs Minister Dr S Jaishankar today met the team of Indian Embassy in Washington and the Consul Generals based in New York, Chicago, San Francisco, Seattle, Houston and Atlanta. They discussed opportunities for deepening India-US partnership, focusing on technology, trade and investments. Dr Jaishankar also shared views on better serving the Indian community in the US.

**<><>Suparna/1720 hrs**

**GAURAV** **EP-I**
**27-12-2024**

**AJMER SHARIF - URS**
The countdown for 813th Urs of Sufi saint Hazrat Khwaja Moinuddin Chishti has begun. Minority Affairs Ministry said in a social media post that the customary flag ceremony is scheduled for this Saturday at Durgah Khwaja Saheb in Ajmer. Urs is the death anniversary of a Sufi saint, usually held at the saint's dargah.

**<><>Suparna/1718 hrs**

**HR DP-I 27.12.2024**

**CRICKET-IND-AUS TEST**

In the fourth test of the Border-Gavaskar Trophy, Indian batting once again collapsed before Australian bowling. At stumps on day two of the second day, the visitors were struggling at 164 for 5 in their first innings at Melbourne. Visitors are still trailing by 310 runs. Earlier, hosts were all out for 474 after resuming their first innings at the overnight score of 311 for 6. Steven Smith scored 140 runs for hosts. For India, Jaspreet Bumrah took 4 wickets while Ravendra Jadeja bagged 3.

The Indian team was wearing black armbands during play to honour the former Prime Minister Manmohan Singh.

Earlier yesterday, Sam Konstas sparked the home team's charge with a scintillating 60 runs, marking a dream debut. Usman Khawaja and Marnus Labuschagne also contributed with fifties for the hosts.

Both the teams have won one match each in the five-match series.

**<><><> TRIPTI/CB/NET/ 1313**

**GAURAV EP-II**
**27-12-2024**

**REV CRICKET-WOMEN**

In Women's Cricket, India defeated West Indies by 5 wickets in the third and final ODI of the ICC Championship series at Kotambi Stadium in Vadodara this afternoon. Deepti Sharma showed a superb all-round performance to help India seal the ODI series 3-0. She first took 6 wickets for 31 runs as West Indies were for all out for 162 in 38.5 overs. Deepti has become the first Indian woman cricketer to take two six-wicket hauls in One-Day Internationals. She become only the second women bowler to achieve the feat after Sune Luus of South Africa. Deepti scored unbeaten 39 to secure Indian team's victory as the hosts surpassed the target of 163 making 167 for 5 wickets in just 28.2 overs. Captain Harmanpreet Kaur scored 32 runs. <><><>

**PARAS/NET/1639 HRS**

**HR DP-I 27-12-2024**

**IMD-WEATHER**

The India Meteorological Department has issued an orange alert for thunderstorms accompanied by hailstorms over parts of Northwest and Central India for today. Talking exclusively to Akashvani News, IMD senior scientist Dr. Soma Sen Roy said that heavy rainfall and hailstorm activity are expected over Himachal Pradesh, Uttarakhand, Punjab, Haryana, western parts of Uttar Pradesh, eastern Rajasthan, and western Madhya Pradesh.Meanwhile, IMD said that the national capital will continue to witness moderate rainfall throughout the day. Hailstorms and thunderstorms are also likely over some parts of the city.

**[S/B-SOMA SEN ROY IN GNR MAIL]**

**HIMANI RANA DP-I 27.12.2024**
**MANMOHAN FUNERAL**

Former Prime Minister Dr. Manmohan Singh's final journey will commence from Congress headquarters in New Delhi to the cremation ground at 9.30 AM tomorrow. In a social media post, Congress General Secretary K C Venugopal said, the mortal remains of the former Prime Minister will be at his residence in the national capital today for the public to offer their condolences. He added that tomorrow morning his mortal remains will be taken to the Congress office and the public and party workers will have opportunity to offer their tributes.

**<><>DIWAKER/ANUPAM/1355**

**GAURAV EP-II 27-12-2024**

**WHO-HOUTHIS**

Director General of World Health Organization (WHO) Tedros

Adhanom Ghebreyesus has said, the negotiation over the release of 13 UN staff arrested by the Houthi group in Yemeni capital Sanaa has concluded. In a social media post, Mr. Ghebreyesus said, the WHO continues to call for the detainees immediate release. The UN confirmed in June that 13 of its staff members have been detained by the Houthis in Sanaa.

Meanwhile, Mr. Ghebreyesus said that the Sanaa International Airport came under aerial bombardment as he and some other UN and WHO officials were about to board their flight from Yemen's capital Sanaa. Noting that he and his colleagues are safe, the WHO chief said they will need to wait for the damage to the airport to be repaired before they can leave.

Israel yesterday launched airstrikes targeting Houthi-controlled military targets on Yemen's western coast and inland Yemen. The Houthis, who control much of northern Yemen, have been launching regular rocket and drone attacks against Israel since November 2023. UN Secretary-General Antonio Guterres has condemned the escalation between Yemen's Houthis and Israel, and called for a ceasefire.

**<><><> PARAS/IANS/1713 HRS**